## అర్హులందరికి ఇందిరమ్మ ఇళ్లు

- ఏఎంసి చైర్మన్ నరేందర్ రెడ్డి






గురువారం 3 జూలై 2025 పేజీలు : 4

# ప్రభుత్వ దవఖానలో ప్రసవాలు పెంచాలి

- విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి
- ప్రాధమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ
- కేజీబీవి పాఠశాల సందర్శన
- అడిషనల్ కలెక్టర్ గరిమా అగర్వాల్




### ఆయిల్ ఫామ్ సాగు విస్తరణలో...

# రాష్ట్రం మొదటి స్థానంలో ఉంది




తెలంగాణ ప్రభుత్వం ఆయిల్  పామ్ సాగు విస్తరణ పైన దృష్టి సారించి దేశంలోనే మన రాష్ట్రం మొదటి స్థానంలో ఉండేలా రైతులను ప్రోత్సహిస్తుందని కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. బుధవారం హవేలీఘన్పూర్ రైతు వేదికలో ఆయిల్ ఫామ్ పంట విస్తరణ పథకం యొక్క సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ మెదక్ జిల్లాకు  2500 ఎకరాల సాగు లక్ష్యం కేటాయించగా, ఉద్యాన శాఖలో అధికారుల కొరత ఉన్నందున, గత 15 రోజుల క్రితం  ప్రతీ %ూజూ% వారిగా 30 ఎకరాల చొప్పున లక్ష్యంగా కేటాయించడం జరిగిందని అన్నారు. మెదక్ జిల్లాలో 2023-24 సంవత్సరంలో  78 మంది రైతులు 336 ఎకరాలు, 2024-25 సంవత్సరంలో 152 రైతులచే 533 ఎకరాల ఆయిల్ పామ్ సాగు చేపట్టడం జరిగిందని తెలిపారు.ఈ సంవత్సరం అనగా 2025-26 సంవత్సరానికి మెదక్ జిల్లాకు 2500 ఎకరాలలో ఆయిల్ పామ్ తోటల సాగు చేయుటకు ప్రణాళికా ఏర్పాటు చేయడం జరిగిందని స్పష్టం చేశారు. ఇప్పటివరకు 1677 ఎకరాలకి రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరగగా, అందులోనుండి  771 ఎకరాలు ఆయిల్ పామ్ తోటల సాగువు సిద్ధంగా ఉన్నాయి.

## ఘనంగా కోటి పార్థివలింగార్చన మహోత్సవం

**హైదరాబాద్ :** సికింద్రాబాద్ రామంతపూర్ శ్రీ ముత్యాలమ్మ దేవాలయంలో శ్రీ వాసుదేవ సత్సంగ్ వ్యవస్థాపక అధ్యక్షులు లక్ష్మీ సౌభాగ్యవతి శారద రాజేశ్వర్ దంపతుల ఆధ్వర్యంలో సులోచన మహిళా బృందం సహకారము తో కోటి పార్థివలింగార్చన మహోత్సవము అత్యంత వైభవముగా జరిగినది . ముందుగా దీపారాధన, కలశస్థాపన ,గణపతి ,గౌరీపూజ ,నవగ్రహ ఆరాధన ,మరియు భక్తులు పుట్టమన్ను చేత 108 పార్థివ లింగములు చేసి ఆ శివలింగాలకు పంచామృత అభిషేకము రుద్రాభిషేకము, భస్మార్చన ,పుష్పార్చన ,బిల్వార్చన, ధూప దీప నైవేద్యములతో పూజ చేసిరి. శ్రీ వాగ్దేవి సంస్కృత భారతి మరియు బాసర శివయోగి నిర్మల అంబయ్య సిద్ధాంతి సిద్ధా శ్రమ వ్యవస్థాపక అధ్యక్షులు శివ శ్రీ నిర్మల అంబికానాథ శర్మ పూజాది కార్యక్రమములు చేయించిమాట్లాడుతూ బాసర క్షేత్రంలో 12 జ్యోతిర్లింగాల దేవాలయం ఈశాన్య భాగమున కోటి పార్థివలింగ స్తూపము నిర్మించినామని అందులో కోటి (పార్థివ)శివలింగములను స్థాపన చేయ దలచినామని , కోటిలో 90 లక్షల శివలింగాలను భక్తులతో చేయించడం, స్థాపన చేయడము జరిగినదని ,ఇంకా 10 లక్షలు లింగాలు చేయవలసి ఉన్నదని మరియు ఆసక్తి గల మహిళా బృందం వారు7416770841 సంప్రదించి వారి వివరాలు తెలిపినచో పుట్టమన్ను ఉచితముగా ఇచ్చి మీతో శివలింగాలు మరియు పూజ కార్యక్రమాలు చేయించి అట్టి లింగములను కోటి పార్థివలింగ స్తూపం యందు నిక్షిప్తం చేయబడును అని శర్మతెలిపినారు.. ఈ కార్యక్రమంలో శ్రీ వాసుదేవా సత్సంగ్ వ్యవస్థాపక అధ్యక్షులు లక్ష్మీ సౌభాగ్యవతి శారదా రాజేశ్వర్ భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రదోషకాల శివార్చన పార్థివలింగార్చన మిక్కిలి గొప్పదని దాని ప్రాశస్త్యం గురించి చెప్పినారు.. మరియు బాసర సరస్వతీ స్తూప పార్థివ లింగస్తుప సహిత ద్వాదశ జ్యోతిర్లింగ మందిర వ్యవస్థాపక అధ్యక్షులు శివశ్రీ నిర్మల అంబికానాథశర్మ ను నిర్వాహకులు సన్మానించారు. శ్రీ సులోచన, తేజస్విని, శివపార్వతి ,నిహారిక ,రజని ,పుష్ప ,సులోచన, కృష్ణవేణి ,భాగ్యలక్ష్మి ,సరళ, సునీత , పారిజాతం ,రాణి , మమత ,తదితరులు ద్వాదశ జ్యోతిర్లింగ మందిరమునకు సహకరిస్తామని అన్నారు.

## బంగారు బోనంతో బల్కంపేటకు ఊరేగింపు

**సికింద్రాబాద్ :** ఆషాఢ మాసం బోనాల ఉత్సవాల సందర్భంగా సప్తమాతృకల-సప్త బంగారు బోనం సమర్పణలో భాగంగా భాగ్యనగర్ మహంకాళి జాతర బోనాల ఉత్సవాల ఉమ్మడి ఆలయాల ఊరేగింపు కమిటీ అధ్యక్షుడు గోపిశెట్టి రాఘవేందర్ ఆధ్వర్యంలో హరిబౌలి శ్రీ అక్కన్న మాదన్న దేవాలయం లో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వివిధ కళాకారుల నృత్యాల నడుమ భాజా భజంత్రీల తో జోగిని నిషా క్రాంతి. నృత్యాల తో బల్కంపేట రేణుక ఎల్లమ్మ అమ్మవారి దేవాలయానికి మూడవ బంగారు బోనంతో పాటు పట్టు వస్త్రాలు. ఒడిబియ్యంతో బయలుదేరారు. ఈ సందర్భంగా భాగ్యనగర్ మహంకాళి జాతర బోనాల ఉత్సవాల ఉమ్మడి ఆలయాల ఊరేగింపు కమిటీ అధ్యక్షుడు గోపిశెట్టి రాఘవేందర్ మాట్లాడుతూ ప్రజలు సుఖశాంతులతో పాటు పాడి పంటలు పచ్చగా ఉండాలని కోరుతూ అమ్మవారికి బోనాలు సమర్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి దేవాలయాలకు చెందిన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## రౌడీ షీటర్ హత్య కేసులో ముగ్గురు నిందితులు అరెస్టు

**కూకట్పల్లి :** కూకట్పల్లి బోరబండకు చెందిన రౌడీషీటర్ సయ్యద్ షాహిద్(26) హత్యకేసులో ముగ్గురు నిందితులను కూకట్పల్లి పోలీసులు అరెస్ట్ చేసి రిమాండుకు తరలించారు. బాలానగర్ జోన్ డీసీపీ సురేష్ కుమార్ వెల్లడించిన వివరాల ప్రకారం.. షాహిద్ను హత్యచేసి తాను కూడా రౌడీ కావాలనే ఉద్దేశ్యంతో అతని స్నేహితులు ఎండి. సాజిద్(24), ఎండి. సమీర్ ఖాన్(25), వై. హనాక్ అలియాస్ మున్నా(25) కలిసి గత కొన్ని రోజులుగా పథకం రచించారు. గత నెల 29న పవన్ అనే స్నేహితుడి బర్త్ వేడుకు హాజరై, పథకం ప్రకారం ప్రకాశ్నగర్లోని ఓ నిర్మానుష్య ప్రాంతంలో మద్యం సేవించిన తర్వాత షాహిద్ను బీర్ బాటిల్తో పొడిచి, బండ రాయితో తలపై బాది చంపారు. అనంతరం ఘటన స్థలంలో నుంచి పరారయ్యారు. పోలీసులు కేసు నమోదు చేసి ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. కేసు ఛేదనలో నైపుణ్యం చూపిన పోలీసు సిబ్బందిని డీసీపీ అభినందించారు.

## బిఎస్పీ జగిత్యాల జిల్లా అధ్యక్షులుగా సంపత్ కుమార్

**జగిత్యాల :** బిఎస్పీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు గా బొల్లంపెల్లి సంపత్ కుమార్ ను నియమిస్తూ బిఎస్పీ జోనల్ కో ఆర్డినేటర్, జగిత్యాల జిల్లా ఇంచార్జ్ కల్లే పెల్లి రాజేందర్ ప్రకటన జారీ చేశారు. రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్, సెంట్రల్ కోఆర్డినేటర్ అండ్ స్టేట్ కోఆర్డినేటర్ నిశాని రామచంద్రం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కుల వెంకన్న ఆదేశానుసారం బుధవారం బిఎస్పీ జోనల్ కో ఆర్డినేటర్, జగిత్యాల జిల్లా ఇంచార్జ్ కల్లే పెల్లి రాజేందర్ ప్రకటించారు. ఈ సందర్భంగా సంపత్ కుమార్ మాట్లాడుతూ నా మీద ఉన్న నమ్మకంతో జిల్లా అధ్యక్ష పదవిని నాకు అప్పగించి నందుకు వారి మాటను తప్పకుండా పాటిస్తూ వారికి నా హృదయపూర్వక జై భీమ్ లు తెలియజేస్తున్నాను. రాబోయే స్థానిక ఎలక్షన్లకు మున్సిపల్ ఎలక్షన్లకు గెలుపు దిశగా కృషిచేస్తానని సంపత్ కుమార్ పేర్కొన్నారు.

## సీనియర్ సిటీజేన్లకు ప్రభుత్వం అండ..

**జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్.**

**జగిత్యాల :** సీనియర్ సిటీజేన్లకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం అండగా ఉన్నదని ,వారి సమస్యల పరిష్కారానికి తాను ఎళ్ళవేళలా తోడ్పాటు అందిస్తానని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సంజయ్ కుమార్ అన్నారు. బుధవారం పొన్నాల గార్డెన్స్ లో తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో అసోసియేషన్ ప్రతినిధులు ఎమ్మెల్యేను సన్మానించి,జగిత్యాల జిల్లా కేంద్రంలో సీనియర్ సిటీజేన్స్ కోసం డే కేర్ సెంటర్ మంజూరు చేయించినందుకు కృతజ్ఞతలు తెలిపారు డే కేర్ నిర్వహణ బాధ్యత ను అసోసియేషన్ కే అప్పగించాలని మంత్రి అడ్లూరి లక్ష్మన్ కుమార్ కు,కలెక్టర్ కు సిఫార్సు చేయాలని..జిల్లా కేంద్రంలో వయో వృద్ధుల వేధింపుల నివారణకు అవగాహన సదస్సు ప్రభుత్వ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కాంప్లెక్స్ లో నిర్వహించాలని ముఖ్య అతిథిగా మంత్రి అడ్లూరి లక్ష్మన్ కుమార్ ను ఆహ్వానించాలని ఎమ్మెల్యే ను కోరారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మంత్రి అడ్లూరి లక్ష్మన్ కుమార్ దృష్టికి తీసుకెళ్లి మరిన్ని సౌకర్యాలు కల్పిస్తామన్నారు..జిల్లాలో సీనియర్ సిటీజేన్స్ కేసులను జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆధ్వర్యంలో సత్వరం పరిష్కరిస్తున్న జగిత్యాల ఆర్డీవో మధుసూదన్ ను ,సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ తదితర సంఘ ప్రతినిధులను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,ఉపాధ్యక్షుడు పి.హన్మంత రెడ్డి,ఉపాధ్యక్షులు ఎం.డి.యాకూబ్, ఆర్గనైజింగ్ కార్యదర్శులు పి.ఆశోక్ రావు,కే.సత్యనారాయణ,సంయుక్త కార్యదర్శి దిండిగాల విఠల్, బత్తుల శంకర్,నాయిని సంజీవ రావు, ఎం.డి.ఇక్బాల్, కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం, మెట్ పల్లి అధ్యక్షుడు వొజ్జల బుచ్చిరెడ్డి,జగిత్యాల డివిజన్ అధ్యక్షుడు బి.రాజేశ్వర్, కరుణ,విజయ లక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

## గల్ఫ్ నుంచి స్వగ్రామానికి మృతదేహం

**జగిత్యాల :** జిల్లా కేంద్రానికి చెందిన రేవెల్ల రవీందర్ (57) ఉపాధి నిమిత్తం ఇజ్రాయిల్ గల్ఫ్ దేశానికి వెళ్లాడు. విధులు నిర్వర్తిసుండగా గత జూన్ నెల గుండెపోటుతో మరణించాడు. మృతదేహం జగిత్యాల పట్టణానికి తరలించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎన్ఆర్ఐ వైస్ చైర్మన్ భీమ్ రెడ్డి, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తాజా మాజీ మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ తీవ్ర ప్రయత్నాలు చేసి కుటుంబ సభ్యులకు రవీందర్ గౌడ్ మృతి దేహం అప్పగించారు.జగిత్యాల తాజా మాజీ చైర్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ దగ్గరుండి సంబంధిత ఎన్నారై అడ్వయిజరీ కమిటీ వైస్ చైర్మన్ మంద భీంరెడ్డి తో మాట్లాడి ఎర్ కార్గో వద్ద రవీందర్ శవపేటిక స్వగృహం కు పంపించారు. దీంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరయ్యారు.

## అర్హులందరికి ఇందిరమ్మ ఇళ్లు

**- ఏఎంసి చైర్మన్ నరేందర్ రెడ్డి**



**జగదేవపూర్: జూలై 02(ప్రజాజ్యోతి)** అర్హులందరికి ఇందిరమ్మ ఇళ్లు అందిస్తామని ఏఎంసి చైర్మన్ నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం జగదేవపూర్ మండలంలో వట్టిపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో అర్హులైన ప్రతి ఒకరికి ఇందిరమ్మ ఇళ్లు దశల వారీగా అందిస్తామని, ఎవరూ ఆందోళన చెందవద్దని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి కట్టుబడి పని చేస్తుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలన్నీ అమలు చేయడంతో జరుగుతున్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో గ్రామాల్లో ఒక పేద కుటుంబానికి ఇళ్లు ఇచ్చిన దఖాలాలు లేవని విమర్శించారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు, పథకాల గురించి ప్రజలలోకి తీసుకపోవాలని కోరారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఇందిరమ్మ గ్రామ కమిటీ సభ్యులు వెంకట్ రాంరెడ్డి, శ్రావణ్, పద్మ, నర్సింహులు, పంచాయితీ కార్యదర్శి భాను చందర్, గ్రామశాఖ అధ్యక్షులు తిరుపతిరెడ్డి, మునీర్ కొండయ్య, విద్యాధర్ అమరెందర్ రెడ్డి, బాలరాజు, సాయిబాబా, సుదర్శన్ నర్సింహులు, సత్యనారాయణ, సత్తయ్య, దుర్గయ్య, కనకయ్య, శివకుమార్, శివారెడ్డి, శ్రీనివాస్, బాలకిషన్, సురేష్, దుబ్బాసి రమేశ్ పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న బాధిత కుటుంబానికి ఎల్ఓసి మంజూరు చేయించిన దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



**రాయపోల్ జూలై 2 ప్రజా జ్యోతి. సిద్దిపేట జిల్లా రాయపోల్** మండల పరిధిలోని మంతూర్ గ్రామానికి చెందిన దండు నర్సియ్య గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా బాధిత కుటుంబానికి దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి చొరవ తీసుకొని చికిత్స కోసం రూ. రెండు లక్షల ఎల్ఓసీని ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం మండల పార్టీ శ్రేణులు బాధిత కుటుంబానికి అందజేశారు. దండు నర్సయ్య పేద కుటుంబం పార్టీ నాయకులు దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి దృష్టికి తీసుకుపోగా ఆయన వెంటనే స్పందించి ఆసుపత్రి చికిత్సల కోసం రూ. రెండు లక్షల రూపాయల ఎల్ఓసీ ఇప్పించడం పట్ల మండల బిఆర్ఎస్ అధ్యక్షులు వెంకటేశ్వర శర్మ, మండల మాజీ కోఆప్షన్ సభ్యులు పర్వేజ్ అహ్మద్.రాష్ట్ర యువజన నాయకులు హనుమాండ్ల రాజిరెడ్డి. మాజీ సర్పంచ్ రామచంద్రం గౌడ్. మంతూర్ గ్రామ బిఆర్ఏస్ అధ్యక్షులు సంతోష్ . నాయకులు మహేష్. సుధాకర్. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# శివ్వంపెట పర్యటించిన నర్సాపూర్ లయన్స్ క్లబ్ బాధ్యులు

**ుపాఠశాలల సందర్శన,విద్యార్థులకు**

**మేమెంటోలు అందజేత..**

**ుడాక్టర్స్ డే సందర్భంగా ఘనంగా సన్మానం..**

చట్టం,శివ్వంపెట మెదక్ జిల్లా శివ్వంపెట మండల కేంద్రంలో నియోజకవర్గమైన నర్సాపూర్ పట్టణానికి చెందిన లైన్స్ క్లబ్ 320 అధ్యక్షులు వనమాల బుచ్చేష్ యాదవ్ ఆధ్వర్యంలో లైన్స్ క్లబ్ సభ్యులు పర్యటించడం జరిగింది.మొదటగా మండల కేంద్రంలోని శివ్వంపెట్ ఉన్నత పాఠశాలలో ఎస్ ఐ వ్రాత పరీక్షలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెమొంటోళ్లు అందజేయడం జరిగింది.స్థానికంగా ఉన్న శ్రీకృష్ణ టాలెంట్ స్కూల్లో విద్యార్థులకు కూడా మేమంటోళ్లు అందజేయడం జరిగింది.ఈ సందర్భాన్ని పురస్కరించుకొని శ్రీకృష్ణ టాలెంట్ స్కూల్ ప్రిన్సిపల్ గిరిజ ను లైన్స్ క్లబ్ సభ్యులు ఘనంగా సన్మానించడం జరిగింది. అనంతరం చెంది ఉన్నత పాఠశాలలో కూడా ఎస్సే వ్రాత పరీక్షలో చక్కని ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కూడా అందజేయడం జరిగింది. డాక్టర్స్ డే సందర్భంగా శివ్వంపెట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ సాయి సౌమ్య తో పాటు మరో ఇద్దరు డాక్టర్లను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా నర్సాపూర్ లైన్స్ క్లబ్ అధ్యక్షులు వనమాల బుచ్చేష్ యాదవ్ మాట్లాడుతూ నర్సాపూర్లో లైన్స్ క్లబ్ ఏర్పాటు చేసినప్పటి నుండి అనేక సేవా కార్యక్రమాలు చేపట్టడం జరిగింది అని మునుముందు కూడా మరిన్ని కార్యక్రమాలు



చేపడతామని ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్నారు.శివ్వంపేట లోని ప్రముఖ శక్తిపీఠమైన శ్రీ భగలాముఖి అమ్మవారి దేవాలయాన్ని సందర్శించి లైన్స్ క్లబ్ సభ్యులు ప్రత్యేక పూజలు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ఆఫ్ నర్సాపూర్ సభ్యులు డి,శ్రీనివాస్ గౌడ్,పెద్దాపురం శ్రీనివాస్ గౌడ్,తోపాటు శివ్వంపెట ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలచంద్రం,పనాసా రెడ్డి,డాక్టర్ చక్ర,పి మాధవి,విజయశ్రీ,అనుశ్రీ, రాఘవేంద్ర,దయానంద రెడ్డి,వర గంటి సంతోష్ కుమార్.అరుణ ప్రధానోపాధ్యాయులు,సురేందర్, వెంకట రామారావు,గౌరీశంకర్ షాబుద్దీన్ ఆశ వర్కర్లు తదితరులు ఉన్నారు,

# ఆయిల్ ఫామ్ సాగు విస్తరణలో... రాష్ట్రం మొదటి స్థానంలో ఉంది

**తక్కువ పెట్టుబడితో అధిక లాభం**

**పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తున్న ప్రభుత్వం**

**జిల్లాలో 2,500ఎకరాల్లో సాగు లక్ష్యం**

**మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**




**హవేలీ ఘనపూర్(ప్రజాజ్యోతి):** తెలంగాణ ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగు విస్తరణ పైన దృష్టి సారించి దేశంలోనే మన రాష్టం మొదటి స్థానంలో ఉండేలా రైతులను ప్రోత్సహిస్తుందని కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. బుధవారం హవేలీఘన్పూర్ రైతు వేదికలో ఆయిల్ ఫామ్ పంట విస్తరణ పథకం యొక్క సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ మెదక్ జిల్లాకు 2500 ఎకరాల సాగు లక్ష్యం కేటాయించగా, ఉద్యాన శాఖలో అధికారుల కొరత ఉన్నందున, గత 15 రోజుల క్రితం ప్రతీ %ాాజుూ% వారిగా 30 ఎకరాల చొప్పున లక్ష్యంగా కేటాయించడం జరిగిందని అన్నారు. మెదక్ జిల్లాలో 2023-24 సంవత్సరంలో 78 మంది రైతులు 336 ఎకరాలు, 2024-25 సంవత్సరంలో 152 రైతులచే 533 ఎకరాల ఆయిల్ పామ్ సాగు చేపట్టడం జరిగిందని తెలిపారు.ఈ సంవత్సరం అనగా 2025-26 సంవత్సరానికి మెదక్ జిల్లాకు 2500 ఎకరాలలో ఆయిల్ పామ్ తోటల సాగు చేయుటకు ప్రణాళికా ఏర్పాటు చేయడం జరిగిందని స్పష్టం చేశారు. ఇప్పటివరకు 1677 ఎకరాలకి రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరగగా, అందులోనుండి 771 ఎకరాలు ఆయిల్ పామ్ తోటల సాగువు సిద్ధంగా ఉన్నాయి. ఆయిల్ పామ్ పంట విస్తరణ పథకం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుపరుస్తు తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లెవెల్'లో సమీక్షలు నిర్వహిస్తునందున మిగిలిన లక్ష్యాలను కూడా త్వరితగతిన వారం రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించడం అధికారులను ఆదేశించారు. దేశానికే సరిపడా పామ్ ఆయిల్ ద్వారా మొక్కలతో పాటు పంట సాగుకు అవసర అయ్యే డ్రిప్ ఇరిగేషన్ సిస్టంని రాయితీ పైన అందిస్తుందన్నారు. మార్కెట్లో డిమాండ్ ఉన్న పంటల వైపు రైతులను మళ్లించేందుకు ప్రభుత్వం ప్రయత్నం చేస్తూ.. అవసరమైన పెట్టుబడి సాయాన్ని రైతులకు అందజేస్తోందన్నారు. మొక్కల అందజేత నుంచి ఎరువులు, డ్రిప్పు పరికరాలు, పంటల సాగు తదితర వాటికి ప్రభుత్వం ప్రోత్సహకాలు ఇస్తోందని..ఎస్సీ, ఎస్టీ రైతులకు వందశాతం, బీసీ రైతులకు 90 శాతం, ఇతర వర్గాల రైతులకు 80 శాతం చొప్పున రాయితీ సదుపాయాలను ప్రభుత్వం కల్పిస్తోందన్నారు తెలియజేశారు. నాటిన 4 ఏళ్ల నుంచి 30 ఏళ్ల వరకూ రైతులకు ఆయిల్ పామ్ తోటల ఫలసాయం అందుతుందని స్పష్టం చేశారు. ఆయిల్ పామ్ పంట పండించడం ద్వారా రైతు సుస్థిర ఆదాయం నికరంగా ఎకరాకు 1,50, 000 పొందవచ్చని, చీడ పీడలు బాధ తక్కువగా ఉంటుందని, కోతుల, ప్రకృతి వైపరీత్యాల, దొంగల బెడద ఉండదు కావున వరి వేసే రైతులు పంట మార్పిడి దిశగా ప్రోత్సహించాలని కోరడం జరిగింది. అంతేకాకుండా కాకుండా ప్రభుత్వం తరుపున రాయితీలు ఎకరాకు రూ.50,918 రూ చొప్పున అందిస్తున్నది. కావున మెదక్ జిల్లాలోని రైతులు ఆయిల్ పామ్ సాగు పై అవగాహన పెంచుకొని అధిక విస్తీర్ణంలో ఆయిల్ పామ్ సాగు చేపట్టి ఇతర పంటల కంటే అధిక దిగుబడి మరియు లాభం అధికారి విన్సెంట్ వినయ్ కుమార్, జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి ప్రతాప్ సింగ్, మెదక్ ఉప సంచాలకులు విజయ నిర్మల, నర్సాపూర్ వ్యవసాయ ఉప సంచాలకులు సంధ్యా రాణి, కౌడిపల్లి ఉప సంచాలకులు, లివ్ పామ్ రిసోర్సెస్ కంపెనీ డైరెక్టర్ రంగనాయకులు పామ్ రిసోర్సెస్ కంపెనీ మేనేజర్ కృష్ణ,మండల వ్యవసాయ అధికారి, ఉద్యాన అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, లివ్ రావు మరియు ప్రతినిధిధులు, మైక్రో ఇరిగేషన్ ప్రతినిధులు మరియు తదితరులు పాల్గొన్నారు. ? ఆయిల్ ఫామ్ పంటను ప్రోత్సహించడం జరుగుతుంది ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ, రాష్ట్రీయ ఆఫీస్ నుండి మెదక్ జిల్లాకు స్పెషల్ ఆఫీసర్'గా నియమించబడిన ఉద్యాన జాయింట్ డైరెక్టర్ సునీత మాట్లాడుతూ మెదక్ జిల్లా ఆయిల్ పామ్ తోటల సాగుకు అనుకూలంగా వుందని %××ూ్రా=% ఆయిల్ పామ్ పరిశోదన స్థానం, పెదవేగి శాస్త్రవేత్తలు జిల్లాను సందర్శించి దృవీకరించగా, 2023-24 సంవత్సరం నుండి జిల్లాలో ఆయిల్ పామ్ పంటను ప్రోత్సహించడం జరిగింది. మెదక్ జిల్లాలో ఆయిల్ పామ్ సాగు నిమిత్తం రైతులకు మొక్కలు సరాఫరా చేయుటకు లివ్ పామ్ రిసోర్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపనీ వారు చెల్మెడ గ్రామం నిజాంపేట్ మండలంలో 40 ఎకరాల స్థలంలో నర్సరీని స్థాపించడం జరిగింది.

# మెదక్ ఎంపీ రఘునందన్ రావు పరామర్శించిన శివ్వంపేట బిజెపి నాయకులు..



**శివ్వంపేట ప్రజాజ్యోతి జులై 02:** సికింద్రాబాద్ లోని యశోద హాస్పిటల్ లో కాలికి శస్త్ర చికిత్స చేయించుకొని చికిత్స పొందుతున్న మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు ను హాస్పిటల్ లో పరామర్శించిన భారతీయ జనతాపార్టీ యువ నాయకులు అశోక్ సాదుల,బీజేపీ సీనియర్ నాయకులు వెల్మకన్న మాజీ సర్పంచ్ కాజీపేట రాజేంధర్, హవేలీ ఘనపూర్ మాజీ మండల అధ్యక్షులు రంజిత్ రెడ్డి,తదితరులు పరామర్శించారు.అనంతరం రఘునందన్ రావు బిజెపి నాయకులతో మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో శివ్వంపెట మండలంలోని ప్రతి గ్రామంలో గెలిచి బీజేపీ జెండాను ఎగరవేయాలని దానికోసం స్థానిక నాయకులతో కార్యకర్తల్లో సంసిద్ధంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నీలి నాగేష్,చంద్రం గౌడ్,విశ్వ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి లబ్ధిదారునికి పారదర్శకంగా.. ఇందిరమ్మ ఇల్లు

**ఇంటి నాణ్యత ప్రమాణాలు పాటించాలి**

**అధికారుల పర్యవేక్షణలో ఇంటి నిర్మాణం**

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



**హవేలీ ఘనపూర్ (ప్రజాజ్యోతి)** ప్రతి లబ్ధిదారుడికి ఇందిరమ్మ పథకం పారదర్శకంగా అందించేందుకు జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉంటుందని కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. బుధవారం హవేలీ ఘన్పూర్ మండలంలోని రాజ్ పేట, కొత్తపల్లి గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఇంటి నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇల్లు అనేది ప్రతి ఒక్కరి జీవితంలో ప్రధానమేనని, ఇది కేవలం గృహం కాదు, ప్రతి కుటుంబానికి ఆత్మ గౌరవాన్ని తీసుకువచ్చే ఆశ్రయమన్నారు. లబ్ధిదారులు పక్క ఇలా నిర్మాణానికి ప్రభుత్వం అందించే సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇంటి నిర్మాణంలో పాలదర్శకత, నాణ్యత ఖచ్చితంగా పాటించాలన్నారు. ప్రభుత్వ నిధులు నిజంగా అర్హులైన వారికి చేరేలా చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. ప్రతి లబ్ధిదారుడు తమ హక్కుగా మంజూరైన ఇల్లు నిర్మించుకునే వరకు అధికారులు పర్యవేక్షణ చేస్తారని అన్నారు. అనంతరం గ్రామంలో పర్యటించి వర్షాకాలం ఆరంభంతో సీజనల్ వ్యాధులు ప్రభాలుతాయని, అందుకొరకు పరిసరాలు శుభ్రంగా ఉంచుకొని, వ్యక్తిగతంగా శారీరకంగా పరిశుభ్రతపై దృష్టి సాధించాలి. నీటిని కాచి చల్లారిన తర్వాతే తాగాలన్నారు. వేడి వేడి ఆహార పదార్థాలు తీసుకోవాలి. తద్వారా డెంగ్యూ మలేరియా విష జ్వరాలు సోగకుండా ఉంటాయని అన్నారు. కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు ఉన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో గోరింటాకు సంబరాలు





**రాయపోల్ జులై 2 ప్రజా జ్యోతి:** రాయపోల్ మండల పరిధిలోని అనాజిపూర్ గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో బుధవారం ఆషాడ మాస గోరింటాకు సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు గోరింటాకు వివరించారు. పాఠశాలలో గోరింటాకు పండుగ సందడి నెలకొంది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సింలు మాట్లాడుతూ ఆషాడ మాసంలో మహిళలు గోరింటాకు పెట్టుకోవడం వల్ల కలిగి ఉపయోగాల గురించి విద్యార్థులకు వివరించారు .ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఉపేందర్ గౌడ్ రమాదేవి విద్య వాలంటీర్ స్రవంతి మవీనా స్వప్న విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ దవఖానలో ప్రసవాలు పెంచాలి

- విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి
- ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ
- కేజీబీవి పాఠశాల సందర్శన
- అడిషనల్ కలెక్టర్ గరిమా అగర్వాల్




**తొగుట జులై 02 (ప్రజా జ్యోతి ):** ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు పెంచాలని అడిషనల్ కలెక్టర్ గరిమా అగర్వాల్ అన్నారు. బుధవారం మండల కేంద్రమైన తొగుట లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది. ముందుగా ఆసుపత్రిలో ల్యాబ్ ను, ఓపి రికార్డులను పరిశీలించి ఆస్పత్రిలో అందుతున్న సేవల గురించి రోగులను అడిగి తెలుసున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీజనల్ వ్యాధులను దృష్టిలో ఉంచుకొని అన్ని రకాల మందులను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలని వచ్చిన రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందించాలని సూచించారు. విదుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. హాస్పటల్లో ప్రసవాలు పెంచేలా చూడాలని ఆదేశించారు. అనంతరం తొగుట లో కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలను సందర్శించారు. పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న భోజనం పై ఆరా తీశారు. నూతనంగా మెనూ అమలవుతుందా లేదా అనే విషయాన్ని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని కోరారు. వర్షాకాలం కాబట్టి ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు. పాఠశాల ఆవరణలో అపరిశుభ్రత లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని తెలిపారు. కార్యక్రమంలో వైద్యాధికారి నారాయణ, డీప్యూటీ డిఎంహెచ్ఓ రేవతి, వైద్యాధికారి రాధా కిషన్, మరియు ఆసుపత్రి సిబ్బంది కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల ప్రత్యేక అధికారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి చెక్కును అందించిన

**కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు బెజ్జనబోయిన అనిల్**



**తొగుట జూలై 02 (ప్రజా జ్యోతి ):** మండలంలోని వెంకట్రావుపేట గ్రామానికి చెందిన కత్తుల వెంకటామ్మకి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశానుసారం 42,500 రూపాయల సీఎం సహాయనిధి చెక్కును అందజేశారు. మాట్లాడుతూ నిరుపేదలకు సీఎం సహాయనిధి ఎంతగానో కృషి చేకూరుతుంది అని తెలియజేశారు. కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు వోలపు నారాయణ, ఆత్మ కమిటీ డైరెక్టర్ ప్రవీణ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు మహమ్మద్ షఫీ, స్వామి చరణ్, బాలకృష్ణ,సీనియర్ నాయకులు ఆంజనేయులు, ముదిరాజ్ సొసైటీ చైర్మన్ కలేపు రాజు, యూత్ కాంగ్రెస్ నాయకులు సాజిద్ తదితరులు పాల్గొన్నారు.

## కిక్ బాక్సింగ్ లో సత్తా చాటిన ఆదర్శ పాఠశాల విద్యార్థులు.....



**జగదేవపూర్: జూలై 02(ప్రజాజ్యోతి)** జూన్ నెల 28, 29 తేదీలలో మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో జరిగిన రాష్ట్రస్థాయి కిక్ బాక్సింగ్ ఛాంపియన్షిప్ లో -46 కేజీల పాయింట్ ఫైటింగ్ విభాగంలో ఆర్.చందన(8వ తరగతి) సిల్వర్ మెడల్, -32 కేజీల విభాగంలో బి.జోష్ణ(8వ తరగతి) సిల్వర్ మెడల్, -50 కేజీల మ్యూజికల్ ఫామ్ విభాగంలో మధులత(ఇంటర్మీడియట్ సెకండియర్) గోల్డ్ మెడల్ సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ కాట స్లీవరాజు తెలిపారు. విద్యార్థులు క్రీడలలో మరింత సత్తా చాటి పాఠశాలకు మంచి పేరు తేవాలని విద్యార్థులను అభినందించారు. అనంతరం మెడల్స్ సాధించిన విద్యార్థులను, ఫిజికల్ డైరెక్టర్ అనంతరములు చారిని ప్రిన్సిపల్, అధ్యాపక బృందం అభినందించారు

## పేదల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం

**- తిమ్మాపూర్ గ్రామ కమిటీ అధ్యక్షుడు మహేందర్**



**జగదేవపూర్: జూలై 02(ప్రజాజ్యోతి)** పేదల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని తిమ్మాపూర్ కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు మహేందర్ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అంటేనే పేదల పార్టీ అని, పేదల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి పేదలకు ఇచ్చిన హామీ ప్రకారం ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశారని చెప్పారు. గ్రామాల్లో అర్హులైన ప్రతి ఒకరికి దశల వారిగా ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. మొదటి విడతలో రాని వారు ఎవరూ కూడా ఆందోళన చెందవద్దని, అలాగే ప్రతి పక్షాల నేతల మాటలు పట్టుకోవద్దని చెప్పారు. గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో గ్రామాల్లో ఒక పేద కుటుంబానికి డబుల్ బెడ్రూం ఇచ్చిన పాపనలేదని ఆరోపించారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయి ఏడాదిన్నర పాలనలో ప్రతి గ్రామంలో పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ కే దక్కిందన్నారు. ఇందిరమ్మ ఇళ్లతో పేదల కలల గూడు సాకారం కాబోతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న పలు అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లే బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఘన విజయం సాధించడం ఖాయమని దీమా వ్యక్తం చేశారు.